# మిడ్‌నైట్ ఛాన్సెస్

## ఎం. ఆర్. రాజీ

## దీన్నేమంటారు...?

ప్రేమ!

ఆ పదం అంటున్నా, వింటున్నా ఓ గమ్మత్తయిన ఫీలింగ్, ప్రేమంటే 'ఇదే' అని నిర్వచించలేనిదే 'ప్రేమ' అని నా అభిప్రాయం.

ఈ లోకంలో ఎవ్వడు, ఎందుకు, ఎలా, ఎవరిమీద ప్రేమ వుడుతుందో చెప్పలేం! అందుకు నేనో ఉదాహరణ. నాగురించి మీరు పూర్తిగా తెలుసుకుంటే మీరూ అదే అభిప్రాయంలో ఉంటారు.

* * *

శ్రావణి డెలివరీకి పుట్టింటికి వెళ్లింది. మూడు నెలలైతేనే గానీ రాదు.

నాకు రోజూ బయట తిని, ఆఫీసుకు వెళ్లడం పరమ బోర్‌గా ఉంది. అయినా తప్పదు కదా! అనుకుని రోజులు వెళ్లదీస్తున్నాను. ఆ కాలనీలోకి కొత్తగా వచ్చింది మా జంటే కాబట్టి నాకింకా చుట్టు పక్కల వారు ఎవరూ సరిగా పరిచయం కూడా కాలేదు. పైగా ఆడవాళ్లయితే ఇట్టే చుట్టువక్కల వారిగురించి ఆరా తీసి ఫ్రెండ్స్ అయిపోతారు. మగాళ్లు అలా కాలేరేమో! అందుకే నాకింకా ఆ చుట్టుపక్కల కొత్తే!

ఆఫీసునుంచి వచ్చి దుస్తులు మార్చుకుని కిటికీ దగ్గర నిలబడ్డాను– సిగరెట్ కాలుస్తూ.

పక్కింట్లో గార్డెన్‌లో ఇద్దరు చిన్న పిల్లలు బాల్ ఆడుతున్నారు. ఓ పాప, ఓ బాబు. ముద్దొచ్చేలా ఉన్న వాళ్లని గమనించ సాగాను.

"టింకూ! ఆడింది చాలుగానీ, ఇక హోమ్ వర్క్ చేద్దురు గానీ రండి!" అంటూ కేక వినవడగానే ఆమెవైపు చూసిన నేను షాక్ అయ్యాను.

పూలతీగలా సన్నగా, నాజూగ్గా, అపరంజి బొమ్మలా ఉంది.

'అబ్బ! ఇద్దరు పిల్లల తల్లి లా లేనేలేదు!' అనుకున్నాను – సహజమైన బుద్ధితో.

"ప్లీజ్ మమ్మీ! మరో అరగంట ఆడుకుని వచ్చేస్తాం ... ప్లీజ్..." టింకూ అంటుంటే ఆవిడ నవ్వుతూ...

"నథింగ్...." అంది.

"ప్లీజ్......ప్లీజ్... మమ్మీ!" ఈసారి చిన్నపాప వాళ్ల అమ్మ మెడచుట్టూ చేతులేసి ముద్దుగా అడిగింది.

బహుశా వాళ్ల ముద్దుతనానికేమో ఆవిడ 'ఒకే' అంది నవ్వుతూ.

నేను సరదాగా వాళ్లనే గమనిస్తూ చూస్తున్నాను.

"మమ్మీ! దాగుడు మూతలాడదాం ఇవ్వుడు" అన్నాడు టింకూ.

"నేనెందుకు? నేను మొక్కలకి నీళ్లు పోస్తుంటాను. మీరు ఆడుకోండి" అందావిడ.

"ప్లీజ్ మమ్మీ! నువ్వు ఆడి చాలారోజులైంది. ఆడాల్సిందే." అంటూ టింకూ అరిచాడు.

"యస్... మమ్మీ ఆడాలి..." అని వంత పాడిందా పాప.

టింకూ గబగబా వెళ్లి దండెం మీద ఆరేసిన కర్చీఫ్ తెచ్చి వాళ్ల మమ్మీ కళ్లకి కట్టసాగాడు. కుతూహలంగా వాళ్లనే చూస్తున్నాను.

ఆవిడ కళ్లకి కర్చీఫ్ కట్టేసిన టింకూ, పాప ఆవిడకు దూరంగా పరిగెట్టి "మమ్మీ.. పట్టుకో..." అని అరుస్తున్నారు.

రెండు చేతులూ చాపి వాళ్లని పట్టుకోవడానికి ట్రై చేస్తోందావిడ. కానీ కళ్లకి గంతలు ఉండటం వల్ల వారిని చేరుకోలేకపోతోంది. చీర కుచ్చిళ్లు ఎడం చేత ఎత్తిపట్టి, కుడిచేయి చాచి, 'రా! నాన్నా! దొరకవూ...' అంటోంది.

ఆవిడ ఫిగర్‌కి నాకు నరాలు జివ్వుమంటున్నాయి.

తెల్లగా ఉండి ముట్టుకుంటే కందిపోయేలా ఉంది – ఆ సన్నని నడుము. శ్రావణి గుర్తుకొచ్చింది.

పిల్లల్ని పట్టుకోడానికి ఆవిడ పరుగెడుతోంది. ఇద్దరు పిల్లల తల్లి అయినా అంత హుషారుగా, యాక్టివ్‌గా ఆడటం నాకు భలే నవ్వొచ్చింది.

చివరికి టింకూను పట్టుకొంది.

ఈసారి టింకూకి కట్టిందావిడ కర్చీఫ్‌ని.

టింకూకి దొరక్కుండా, ఆవిడ, పాప పరుగెడుతున్నారు.

"దొరకవా మమ్మీ! ప్లీజ్..." అంటున్నా దొరకడం లేదావిడ.

ఈలోగా గేటు దగ్గర కారు హారన్ వినపడింది. కారులోనుంచి దిగిన వ్యక్తి ఆమె భర్త అనుకుంటాను.

"సాధనా! ఏవిటా అల్లరి. వాళ్లతో

పాటూ నువ్వుకూడా" అన్నాడు ముద్దుగా విసుక్కుంటూ.


"మమ్మీ బాగా ఆడుతుంది డాడీ..." టింకూ చెప్పసాగాడు. పాప నెత్తుకుని, సాధనని దగ్గరకి తీసుకుని లోపలికి నడిచాడతను.

నలుగురూ లోపలికి వెళ్లిపోయారు.

నేను మాత్రం అందమైన ఆ కుటుంబాన్ని ఆనందంగా గమనించ సాగాను ఆ రోజు నుంచి.

* * *

రోజూ ఆఫీసు నుంచి రాగానే నా కార్యక్రమం అదే అయిపోయింది. టింకూ, పాప, సాధన, నాకు పరిచితుల్లానే అనిపిస్తున్నారిప్పుడు. సాధనలోని చిలిపితనం, అల్లరి నాకెంతో నచ్చాయి.



పిల్లలతో సమంగా క్రికెట్, రన్నింగ్, బాల్ అన్నీ ఆడేది రోజా.

ఓ రోజు కిటికీలో నుంచి బాల్ వచ్చి నా రూమ్‌లో పడింది.

"అంకుల్... బాల్..." అంటూ టింకూ వచ్చాడు.

టింకూని గట్టిగా పట్టుకుని రెండు చెంపల మీద ముద్దుపెట్టుకుని బాల్ ఇచ్చేశాను.

"బై...అంకుల్" అంటూ వెళ్లిపోయాడు.

క్రమక్రమంగా పిల్లలు నా దగ్గర బాగా అలవాటై పోయారు.

ఆఫీసు నుంచి రాగానే 'అంకుల్' అంటూ వచ్చేవారు.

* * *

"మా ఫోన్ డెడ్ అయింది. కాస్త మీ ఫోన్ చేసుకుంటాను ఓసారి..." అంది ఓరోజు సాధన నేను వంటతో కుస్తీ పడుతూ ఉంటే వచ్చి.

"దానికేం భాగ్యం. పర్లేదు. చేసుకోండి." అన్నాను బంగాళ దుంపలు తరుగుతూనే.

"ఆవిడ ఎవరికో ఫోన్‌చేసి మాట్లాడుతోంది. వెళ్లిపోతూ గోడకున్న పెయింటింగ్‌ని చూసి ఆగిపోయింది.

"అబ్బ! ఎంత బావుందీ..." అంది పైకి.

నేను ఏమిటా అని చూసి, 'ఓ! అదా!' అన్నాను.

"చాలా బావుంది. ఎక్కడ కొన్నారు?"

"కొన్లేదు. నేనే వేశాను" అన్నాను గర్వంగా.

"మీరా? మీరు పెయింటరా?" అంది కళ్లు పెద్దవి చేసి సాధన.

"అవును. మీకు పెయింటింగ్స్ అంటే ఇష్టమా?" అన్నాను.

"చాలా ఇష్టమండీ!" ఉత్సాహంగా చెప్పింది.

"ఏవేం వేశారు మరి?"

"ప్చ్! చిన్నప్పుడెప్పుడో వేసేదాన్ని. ఇప్పుడయితే ఏం వెయ్యలేదు. మా వారికి అటువంటి వాటి కోసం టైమ్ వేస్ట్ చెయ్యడం ఇష్టం ఉండదు" సిన్సియర్‌గా చెప్పిందావిడ.

"దానిదేం ఉంది. ఓ ఆర్ట్ మనచేతిలో ఉన్న ప్పుడు అభివృద్ధి చేసుకోవాలి గానీ.. మీలా మీ ఆర్ట్‌ని మీలోనే దాచేసుకోకూడదు" అన్నాను ధైర్యంగా.

"నేను చెప్పిన విధానానికేమో ఆవిడ 'నిజమే' అన్నట్టు చూసింది.

"మీకు అభ్యంతరం లేకపోతే రేపు రండి. నేను వేసినవి చాలా ఉన్నాయి. చూపిస్తాను" అన్నాను.

"తప్పకుండా! మీ శ్రీమతికి డెలివరీ టైం ఎప్పుడు?" అంది.

"ఇంకా వన్ వీక్ టైం ఉంది."

"నే వెళ్తానండీ" అంది.

"కాఫీ తాగి వెళ్లండి" అన్నాను పాలు స్టవ్ మీద పెడుతూ.

"భలే వారే! మీరు చేసి నాకిస్తారా! లేవండి! నేను చేస్తాను" అంది చొరవగా.

నేను పక్కకి తప్పుకొన్నాను.

సాధన లోని చొరవ, ఆమె అందం, చలాకీ తనం అన్నీ నాకు చాలా నచ్చాయి.

అందుకేనేమో నాకు శ్రావణి లేకపోయినా రోజులు ఇట్టే గడిచిపోతున్నట్లు అనిపించాయి.

* * *

"సాధన ఇంచుమించు ప్రతిరోజూ కూర అనీ, స్పెషల్ ఐటమ్స్ చేశానని తెచ్చి ఇస్తూ ఉండేది.

నాకు ఇబ్బందిగా అనిపించినా ఆవిడ ఆప్యా యంగా ఇస్తుంటే వద్దనలేక పోయేవాణ్ణి.

నేను వేసిన పెయింటింగ్స్ మొత్తం చూపిం చాను ఓ రోజు. పెయింటింగ్స్‌లో నేను గెలుచుకున్న బహుమతులను చూసి సాధన ఎంతో మెచ్చుకుంది.

నాకెంతో గర్వంగా అనిపించింది.

"విజయ్! మీ కభ్యంతరం లేకపోతే, నే నిక్క డికి వచ్చి పెయింటింగ్ నేర్చుకోనా మీ దగ్గర... ఇంట్లో మావారు తిడతారు చూస్తే..." అంది.

'అంతకన్నానా' అనుకున్నాను మనసులో మహదానందంగా. సాధన వీలయినప్పుడల్లా వచ్చి పెయింటింగ్ వెయ్యడం నేర్చుకునేది.

నేను ఉత్సాహంగా నేర్పించే వాణ్ణి.

ఇద్దరి మధ్యా అనుకోని అనుబంధం!

సాధనలోని చలాకీతనం, అల్లరి నన్ను ఉక్కిరి బిక్కిరి చేసేవి. అన్నీ 'ఫ్రీ'గా మాట్లాడే ఆమెని ఎలా అర్థం చేసుకోవాలో తెలిసేది కాదు.

ఓ రోజు...

నేను పెయింటింగ్ వేయడానికి కూర్చున్నాను.

అర్ధరాత్రి దాటుతోంది.

చలికాలం కావడం వల్ల మంచు కురుస్తోంది. కిటికీలో నుంచి రోడ్డు కనిపిస్తోంది.

నిర్మానుష్యం... ఊరు నిద్రపోయే వేళ... నన్ను నేను మేల్కొలిపి, నాలోని మరో మని షిని లేపి, ఓ దృశ్యాన్ని కాన్వాసు మీద నిక్షిప్త పర్చాలనే ఆలోచన.


బ్రష్ కదులుతున్నా ఆలోచనలు సాగడం లేదు.

అనుకోకుండా, అనాలోచితంగా, అప్రయ త్నంగా.. బహుశ ఈ పదాలన్నీ సరైనవి కావేమో, నా మనసు అనుకొనే, నా మనసు ఆలోచించే, నా హృదయం ప్రయత్నిస్తేనే నా ఊహ... చిత్రం... ఓ చిత్రంగా రూపు దిద్దుకుందేమో...

ఎదురుగా కాన్వాస్ మీద....

కింద పచ్చగడ్డి... చుట్టూ కొండలు... ఆ పక్కనే పారుతున్న సెలయేరు... కువకువలాడే పక్షులు.

ఆ దృశ్యం అందంగా, మనసును దోచుకు



నేలా... ఓ స్త్రీ చెట్టుకు జారగిల పడి ఉంది. నండూరి చూస్తే నా ఎంకి కాబోలు అనుకునే వాడు...

విశ్వనాథవారు నా కిన్నెరసాని కాబోలని మురిసే వాడేమో...

బాపూ అయితే... అరెరె... నా బొమ్మ యిక్కడికెందుకొచ్చింది చెప్మా... అనుకునే వాడు.

కృష్ణశాస్త్రి పదాల లాలిత్యం ఆమె ఒంటి వొంపుల్లో కనిపిస్తోంది. అక్కడ ఆమె ఒడిలో అతను... ఆమె పొట్టవైపు తలతిప్పి, పొత్తిళ్లలోని అనుభూతిని, కౌగిలిలోని ఆనందాన్ని ఆస్వాదిస్తూ, తన పెదాలతో చిన్నటి ముద్ర వేస్తూ, అతని చేతులు ఆమె సన్నటి నడుముని చుట్టి, నడుము ముడతని పట్టి... ముద్దు పెడుతుంటే...

అతనిలో నిశ్చింత...

అభద్రతా భావంలో నుంచి భద్రతా భావం లోకి, ప్రేమ రాహిత్యంలో నుంచి, హృదయా నుభూతి సాన్నిహిత్యంలోకి.. ఓన్లీ అయామ్' ఫర్ యు... యూ ఆర్ ఫర్ యూ...

ఆమె అతని నుదుటన చెల్లా చెదురైన జుట్టును సరిచేస్తూ, అతని నుదుటిమీద ఓ ముద్దు చిరుకానుకగా అందిస్తున్నట్లు..

ఆ దృశ్యం... అబ్బురమో... అద్భుతమో... అనుభూతి సదృశ్యమో... అర్ణవానికి చివరి మజిలీనో...

కాన్వాస్ మీద జీవం పోసుకున్నట్లు.. ఆ బొమ్మలో... ఆ స్త్రీ పోలికల్లో సాధన, అతని పోలికల్లో నేను..

ఒక్క క్షణం ఉద్వేగమో... అద్భుతమైన భావమో నా కళ్లముందు మెరిసి, నా కళ్లు మొదటి సారిగా కన్నీటితో తడిసి...

ఆ బొమ్మని అలాగే చూస్తూ... నిద్రలోకి జారుకున్నాను.

* * *


మర్నాడు నేను ఆఫీస్‌కి బయలుదేర బోయే సమయానికి సాధన టిఫిన్ తీసుకుని వచ్చింది.

"విజయ్...! మీకు పెసరట్టు, ఉప్మా ఇష్టం కదా! " అంది డైనింగ్ టేబుల్ మీద పెడుతూ.

రాత్రి వేసిన పెయింటింగ్ హాల్లోనే ఉంది. మైగాడ్ సాధన చూస్తే... నాగుండె వేగాంగా కొట్టుకోసాగింది.

సాధన టిఫిన్ అక్కడ పెట్టేసి వెళ్లబోతూ...

అనుకున్నంతా అయింది...




హాల్లో నిలువెత్తు పెయింటింగ్...

తనూ... నేనూ... ఆ భంగిమలో....

నన్ను అపార్థం చేసుకోంటే...

ఓ దుర్మార్గుడిగా తలిస్తే...

నా గుండె మరింత వేగంగా కొట్టుకుంటోంది.

సాధన రియాక్షన్ ఎలా ఉందో చూడ్డానికే భయం వేస్తోంది.

అయినా మరోపక్క మొండి ధైర్యం.

తాడో, పేడో తేల్చుకోవాలనే పట్టుదల.

సాధన తదేకంగా పెయింటింగ్‌ని చూసి...

"ఇదెప్పుడు వేశారు...?" అంది కూల్‌గా.

చెడా, మడా తిడుతుందనుకున్న నాకు ఆశ్చర్యం, ఆనందం.

"నిన్న... నిన్నరాత్రే... ఎంతో కష్టపడి... ఇష్టపడి..." అనేశాను ధైర్యంగా.




"చాలా బావుంది..." అనేసి వెళ్లిపోయింది.

నాలో ఆశ్చర్యం, అంతకంటే ఆనందం, అయినా 'ఆడవాళ్ల మాటలకు అర్థాలే వేరు' అనుకున్నాను.

* * *

ఇది జరిగిన నాలుగో రోజు నేను ఆఫీసు నుంచి వచ్చాక రిలాక్సయి మరో పెయింటింగ్ వేస్తూ కూర్చున్నాను. ఎంత రాత్రయిందీ కూడా గమనించ లేదు.

"ఏవిటి? ఇంత చీకటి పడుతుంటే లైట్ వేసు కోకుండా పని చేసుకుంటున్నారు? " అంటూ వచ్చింది సాధన.

తనే వెళ్లి లైటు వేసింది. గదంతా వెలుతురు పరచుకుంది. ఆ వెలుగులో చూశానామె వైపు. పెళ్లయిన నేను, ఓ పరాయి మగాడి భార్యని అలా చూస్తున్నానని కూడా మర్చిపోయాను.

సాధన నా చూపులు నుంచి తన చూపులు విడదీసుకుని 'మరో పెయింటింగా?' అంది నేను వేస్తున్నది చూసి.

"అవును."


ఓ అందమైన అమ్మాయి ప్రకృతిని చూస్తూ పరవశిస్తున్న దృశ్యం అది.

"టింకూ, పప్పీ ఏరి...?" అన్నాను పర ధ్యానంగా. ఎందుకో ఆరోజు సాధనని అలా చూస్తూ ఊరుకోలేకపోయాను.

"వాళ్ల డాడీతో శ్రీశైలం వెళ్లారు" అంది అక్కడున్న మేగజైన్ తిరగేస్తూ.

"అదేవిటి! మరి మీరు?" అన్నాను.

"వెళ్లలేదు..." అని ఆగి 'మీ కోసం...!' అంది.



"అం....టే...." నాగుండె చిత్రంగా కొట్టుకుంది.

"సిగ్గు విడిచి చెప్తున్నానని అనుకోక పోతే.... ఓ మాట... నా జీవితంలో కనీసం ఒక్కరోజైనా మీ భార్యగా గడపాలని ఉంది" అంది సాధన నేల వైపు చూస్తూ.

"సా...ధ....నా....!" నాలో చిత్రమైన స్పందన.

"అవును. మీరు నిన్న వేసిన పెయింటింగ్ చూసి నేను ఇది చెప్పటంలేదు. నాకెందుకో మీరంటే చెప్పలేనంత ఇష్టం అనిపిస్తోంది. అందుకే ఆఫీస్ పనిమీద తను శ్రీశైలం వెళ్తూ అందర్నీ రమ్మన్నా, పిల్లల్ని పంపించి నేను కేవలం మీ కోసం.. వెళ్లకుండా... ఉండిపోయాను..."

"నిజమా...!"

"సిగ్గులేని దాన్నని అనుకోరుగా...!" సాధన కళ్లల్లో నీళ్లు.

నేను ఒక్క ఉదుటున దగ్గరకు వెళ్లి కళ్లు తుడిచాను.

"మీరు... మీరంటే నాక్కూడా చెప్పలేనంత ఇష్టం..." అనేశాను ఆఖరికి.

"మీ భార్యగా కనీసం ఒక్కరోజయినా, నేను చనిపోయేలోగా గడపాలని ఉంది... ఉదయం పాల ప్యాకెట్లు తీసుకు రావడం దగ్గరనుంచి మరునాటి ఉదయం వరకూ...

మీకు నేనే టిఫిన్ చేసిపెట్టాలి...

మధ్యాహ్నం కమ్మగా వంటచేసి పెట్టాలి...

సాయంత్రం వేడివేడిగా టీ చేసి ఇవ్వాలి...

రాత్రికి మీ భార్యగా... మీ కౌగిలిలో కరిగిపోవాలి... సర్వసుఖాలనీ అనుభవించాలి... కేవలం ఒకే ఒక్కరోజు... నా కోరిక తీరుస్తారా....?"

"సా...ధ...నా..." అప్పటికే నా చేతులు ఆమె నడుం చుట్టూ పెనవేసుకున్నాయి.

మేం చేస్తోంది తప్పో రైటో తెలీదు. కానీ... రెండు మనసులు స్పందించి చిగురించడానికి 'పెళ్లి' అనేది అడ్డుకాదని మాత్రం నాకు అర్ధం అయింది.

సాధన మనసులో నేనంటే ఎంతిష్టం ఉందో కూడా మొదటి సారిగా అర్ధం అయింది. అంతకంటే నాకేం కావాలి. అంతకంటే నన్ను వివశుణ్ణి చేసింది సాధన అడిగిన తీరు. భార్యగా ఒక్కరోజు గడపాలని... ఎంతటి తియ్యని కోరిక! నిజంగా నా జన్మ తరించిందని పించింది.

సాధన నా భుజం చుట్టూ చెయ్యేసి, నా పెదవులు అందక పోవడంతో కాలి బొటన వేలితో పైకి లేచి నా పెదవుల్ని అందుకొంది. నా చేతులు ఆమె నడుం మీదనుంచి పైకి పాక సాగాయి. మరింత దగ్గరకు లాక్కుని జడలోని మల్లెల్ని వాసన చూశాను. నా పెదవులు ఆమె




మెడమీద ముద్రలు వేస్తున్నాయి. చేతులు ఆమె గుండె లోతును పరిశీలిస్తున్నాయి. అలాగే పొదివి పట్టుకుని బెడ్‌రూమ్‌లోకి తీసుకెళ్లి బెడ్ మీదకి తోశాను. వెల్లకిలా పడింది. ఆ పడటంలో పవిట చెదిరి జాకెట్‌లోనుంచి ఆమె అందాలు రా రమ్మని ఆహ్వానిస్తున్నాయి. ఆవేశంగా నేను ఆమెను ఆక్రమించుకున్నాను.

ఆడ, మగ కలయికలోని ఆనందాన్ని మొదటి సారిగా అనుభవించాననే చెప్పాలి.

ఆమె ప్రతి టచ్చింగ్‌లోనూ, రెస్పాన్స్‌లోనూ ఓ దగ్గరి తనం, కాలి పాదాలనుంచి నుదుటి వరకూ ఎన్ని వేల ముద్దులు ముద్రించానో నాకే తెలీదు. ప్రతి ముద్దుకీ చిత్రమైన స్పందన ఆమెలో. ఇద్దరు పిల్లల తల్లి అయినా ఓ కన్నెపిల్లతో తొలి సంగమంలా అనిపించింది.

అలా ఆ ఆరాత్రి మా ఇద్దరికీ శివరాత్రే అయింది.

ఆరోజు ఉదయం నుంచి నాకు కాఫీ దగ్గర నుంచి అన్నీ టైమ్‌కి అందిస్తూనే ఉంది సాధన!

నేను నా జన్మలో మరచిపోలేని ఓ తీయని అనుభూతి అది. మళ్లీమళ్లీ కావాలనిపించేలా...!

రాత్రికి వెళ్లిపోయింది సాధన.

నా గుండెగదిలో ఓ తీయని స్మృతిలా మిగిలిపోయి...

* * *

తరువాత నాల్రోజుల వరకూ సాధన కనపడలేదు.

ఐదోరోజు వాళ్ల సామాన్లన్నీ లారీలోకి షిఫ్ట్ చేస్తున్నారు. నేను వాళ్ల వాచ్‌మన్ని అడిగాను 'ఏమయిందని?!'

"అయ్యగారికి ట్రాన్సఫర్ అయింది బాబూ... మార్నింగ్ బాంబే వెళ్లిపోయారు. సామాన్లు షిఫ్ట్ చేస్తున్నారు పేకర్స్ అండ్ మూవర్స్ వారు" అన్నాడు.

కనీసం సాధనకు వెళ్లేటపుడు చెప్పాలని కూడా అనిపించలేదా? అనిపించింది నాకు వెంటనే!

కానీ నేనామెను తప్పు పట్టను.

ఎందుకంటే నేనామెను ప్రేమించాను కాబట్టి.

అయినా ఇది ప్రేమేనా?

"దీన్నేమంటారు?" నా హృదయం ఇప్పటికీ ప్రశ్నిస్తూనే ఉంది. సాధన మాత్రం ఓ తీయని స్మృతి నా జీవిత మజిలీలో.